ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

జనగామ

ఆదివారం 29 సెప్టెంబరు 2024



స్వీపరుగా మారిన విద్యార్థి..

చిలుపూర్, సెప్టెంబరు 28 : మండలంలోని పల్లగుట్ట పరిధిలోని వడ్డెరగూడెం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థి వరుణ్ స్వీపర్‌గా మారాడు. పాఠశాలలో అటెండర్ రాకపోవడం, ఉపాధ్యాయుడు రాజేందర్ ఆలస్యంగా రావడంతో విద్యార్థి వరుణ్ తరగతి గదిని, వరండాను చీపురుతో శుభ్రం చేశాడు. ఈ ఘటన వివాదస్పదమైంది. స్వావెంజర్లను నియమించాలని పలువురు కోరుతున్నారు.



ప్రాథమిక పాఠశాలలో వరండాను చీపురుతో శుభ్రం చేస్తున్న విద్యార్థి వరుణ్

రచ్చబండ ఏడబాయె..

ఊరు ముచ్చట్లకు వేదికగా రచ్చబండలు, సావటి గద్దెలు

- గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని రకాల చర్చలకు కేంద్రాలు
- పంచాయితీలకు, చర్చలకు, తీర్మానాలకు స్థానాలు
- మంచి, చెడు పంచుకునేందుకు పల్లె జనానికి ధర్మశాలలు
- అభివృద్ధి, అవినీతి, సమకాలీన రాజకీయాలపై అవగాహన
- పల్లె జనం ఐక్యతకు సజీవ సాక్ష్యంగా ఊరు సావటి గద్దెలు
- టెక్నాలజీ యుగంలో పలు ప్రాంతాల్లో కనుమరుగు

సెల్ లేకుంటే జీవితమే లేదనే రోజులు నేటివి.. ఖాళీగా ఉంటే సెల్‌ఫోన్ కాలక్షేపం.. పక్కవారి యోగక్షేమాలు పట్టని కాలం. పల్లె నుంచే ప్రపంచాన్ని చుట్టేసే టెక్నాలజీతో ఎదుటి వ్యక్తితో కన్నా.. సోషల్ మీడియాతోనే ఎక్కువ బంధాలను పెంచుకుంటున్న ఈ సమాజంలో ఇప్పటివరకు రచ్చబండలే పల్లె జనం మధ్య అనుబంధాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. నిద్ర లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకు పల్లెల్లోని సావటి గద్దె వద్ద జరిగే చర్చలెన్నో. ఊరి పంచాయతీలు, సాధక బాధలు, గ్రామంలోని సమస్యలు, భార్యాభర్తల పంచాయితీలు, పోరగాళ్ల అల్లర్లు గల్లీ నుంచి ఢిల్లీ రాజకీయాల వరకు చర్చలకు ఈ సావటి గద్దెలు వేదికగా నిలుస్తున్నాయి. పల్లె పాలిట్రిక్స్ నుంచి అమెరికా అధ్యక్ష ఎన్నికల వరకు కూడా చర్చించేందుకు రచ్చబండలే అడ్డాలు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో రచ్చబండలు, సావటి గద్దెలు కనుమరుగై పోగా.. ఇంకా అక్కడక్కడా రచ్చబండల వద్ద సందడిగా కనిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రచ్చబండ ముచ్చట్లపై ఈ ఆదివారం ప్రత్యేక కథనం..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్





శాయంపేట మండలం కొప్పులలో రచ్చబండ వేదిక



7

Sunday SPECIAL

చితికిపోయిన మూగ జీవాలు

- వావిలాలలో పశువులు తరలిస్తున్న వాహనం బోల్తా
- 13 గోవులు మృతి, 13 గోవులకు తీవ్ర గాయాలు
- భద్రాద్రి కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు తరలింపు
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా
- 25 గోవులను గోశాలకు తరలించిన అధికారులు

పాలకుర్తి, సెప్టెంబరు 28 : పశువులను డీసీఎం వ్యానులో అక్రమంగా తరలిస్తుండగా బోల్తా పడడంతో 13 మూగజీవులు మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన మండలంలోని వావిలాల గ్రామ శివారులో శనివారం తెల్లవారు జామున జరిగింది. సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం నుంచి డీసీఎం వాహనంలో 51 గోవులను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని వావిలాల గ్రామ మూల మలుపు వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 13 గోవులు అక్కడికక్కడే మృతి చెందగా మరో 13 గోవులు తీవ్రంగా గాయపడ్డాయి. వాహనం బోల్తా పడగానే అక్కడి నుంచి డ్రైవర్ పరారయ్యాడు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని ప్రథమ చికిత్స చేశారు. మూగ జీవాలను అక్రమంగా తరలించడమే కాకుండా ఒకే వాహనంలో 51 పశువులను ఎక్కించారని సీఐ తెలిపారు. మూగ జీవులను అక్రమంగా తరలించారని యానిమల్ ట్రాన్స్‌పోర్టేషన్ యాక్టు పాటించని వాహనదారులను డ్రైవర్‌పై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. యాజమానిపై చర్యలు చేపడతామని తెలిపారు. ఇందులో బతికి ఉన్న జీవాలను మండల కేంద్రంలోని గోశాలకు తరలించారు.

మూగ జీవుల రోదన ..

వ్యాన్ నుంచి బోల్తా పడ్డ మూగ జీవులు రాత్రి నుంచి తెల్లవారు వరకు వాహనంలోనే కిక్కిరిసి ఉండి మృతి చెందగా, మరికొన్ని పశువులు. కిందపడి చెల్లా చెదురయ్యాయి. నీళ్ల, దానా లేక అల్లాడిపోయాయి. బతికి ఉన్న పశువుల కాళ్లు విరిగి నడవలేక పోయాయి. వాటి వేదన వర్ణనాతీతం. నిబంధనలకు విరుద్ధంగా డీసీఎం వాహనాల్లో దళారులు జోరుగా తరలిస్తున్నా పట్టించుకునే వారు లేరు. మొత్తం వాహనం లో 51 పశువులను తరలించడం చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారుల తనిఖీలు లేకపోవ డంతో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సాధారణం గా పశువులను తరలించాలంటే సంతలో కొనుగోలు చేసిన ధ్రువపత్రం ఉండాలి. పశువైద్యుల ధృవీకరణతో ఒక్కో వాహనం లో ఆరు పశువులను మాత్రమే తరలించాలి. వీటికి నీరు, దాణా ఏర్పాటు చేయాలి. మూడు కిలోమీటర్లకు ఒక సారి విశ్రాంతి ఇవ్వాలి. గడ్డితో పాటు కాపలాదారు ఎప్పుడు సిద్ధంగా ఉండాలి. వీటి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుడి ధృవీకరణ ఎక్కడికి రవాణా చేస్తున్నారో వివరంగా చెప్పాలి. కానీ నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదు.

ఆ మూల మలుపు యమ డేంజర్

మండలంలోని వావిలాల గ్రామ శివారులోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ నెల మొదటి వారంలో ఆర్టీసీ బస్, లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు ప్రయాణికులు మరణించగా, నలుగురికి తీవ్రగాయాలైన విషయం విదితమే. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం నుంచి పశువులను తీసుకొని హైదరాబాద్ వెళుతున్న డీసీఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడగా 13 పశువులు మృత్యువాత పడ్డాయి. ఈ ప్రమాదాలకు మూల మలుపు కారణమని గ్రామస్తులు తెలిపారు. రోడ్డును విస్తరించాలని వారు కోరారు.

కబేళాలకు తరలించడం సరికాదు : మహేందర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు



గతంలో రెండు సార్లు కబేళాలకు తరలిస్తుండగా పట్టిస్తే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారు.. కబేళాలకు తరలిస్తున్నది నిజమే అయితే మూగ జీవులను తరలిస్తున్న యజమానిని పట్టుకొని సమగ్ర విచారణ చేపట్టి కేసులు నమోదు చేయాలి.



వావిలాలలో డీసీఎం వ్యాన్ బోల్తా పడగా మృతి చెందిన పశువులు



బతికి ఉన్న పశువులను గోశాలను తరలిస్తున్న అధికారులు

బసిరెడ్డిపల్లిలో వింత గొర్రె పిల్ల జననం



బసిరెడ్డిపల్లిలో జన్మించి, మృతి చెందిన వింత గొర్రెపిల్ల

బచ్చన్నపేట, సెప్టెంబరు 28: ఎనిమిది కాళ్లు, రెండు శరీరాలు, ఒక తలతో గొర్రెపిల్ల జన్మించిన సంఘటన మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాగిపల్లి బుచ్చయ్య అనే గొర్లకాపరికి చెందిన గొర్రెకు ఈ వింత గొర్రె పిల్ల జన్మించింది. పుట్టిన రెండు గంటలకు మృతి చెందగా, పూడ్చిపెట్టినట్టు తెలిపారు. ఈ వింత గొర్రెపిల్లను చూడడానికి జనం బారులు తీరారు.

తేలిన ఓటర్ల లెక్క!

- పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తుది జాబితా విడుదల
- జిల్లాలో 4,09,797 ఓటర్లు



జనగామ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కీలక ప్రక్రియ ముగిసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రధానమైన ఓటరు తుది జాబితాను జిల్లా పంచాయతీ అధికారులు ఖరారు చేసి శనివారం విడుదల చేశారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కానప్పటికీ మండలాలు, వార్డుల వారీగా ఓటరు జాబితా తయారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకున్న అధికారులు గ్రామాలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేశారు. గత నెల ప్రారంభించిన ఈ ప్రక్రియ ఈనెల 6న పూర్తి అవగా అదే రోజు ముసాయిదా జాబితాను ప్రకటించారు. ముసాయిదా జాబితాపై ఈనెల 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. వచ్చిన అభ్యంతరాలను 26న పరిష్కరించగా శనివారం తుది జాబితాను ఖరారు చేసి విడుదల చేశారు.

జిల్లాలో 4,09,797 మంది ఓటర్లు

జిల్లా పంచాయతీ అధికారులు విడుదల చేసిన తుది జాబితా ప్రకారం జిల్లావ్యాప్తంగా 4,09,797 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 12 మండలాలకు గానూ 283 గ్రామ పంచాయతీలు ఉండగా 2576 వార్డులు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా పురుషులు 2,03,097 మంది ఉండగా, మహిళా ఓటర్లు 2,06,696 మంది ఓటర్లు ఉన్నారు.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
బచ్చన్నపేట	18764	19476	1	38241
చిల్పూరు	16126	16385	1	32512
దేవరుప్పుల	18247	18230	0	36477
స్టేషన్‌ఘన్‌పూర్	21605	22340	0	43945
జనగామ	16525	16622	0	33147
కొడకండ్ల	14063	14277	2	28342
లింగాలఘనపురం	15987	16533	0	32520
నర్మెట్ట	9941	10165	0	20106
పాలకుర్తి	25670	26010	0	51680
రఘునాథపల్లి	21783	22104	0	43887
తరిగొప్పుల	7823	7785	0	15608
జఫర్‌ఘడ్	16563	16769	0	33332
మొత్తం	**2,03,097**	**2,06,696**	**4**	**4,09,797**

డబ్బులిస్తే జాబ్ నీదే..!



- వైద్యశాఖ ఉద్యోగాల అభ్యర్థులకు గుర్తు తెలియని వ్యక్తి గాలం
- ఫోన్లు చేసి డబ్బులు వసూలు
- ఇద్దరి నుంచి రూ.50 వేలు, రూ.20 వేల చొప్పున అడ్వాన్స్
- జాబ్‌లో చేరాక రూ. 2.50 లక్షలు చెల్లించాలంటూ షరతు
- జనగామలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

జనగామ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): 'స్టాఫ్ నర్సు ఉద్యోగానికి ఎంపిక అయ్యావు. ఉద్యోగం కావాలంటే రూ. 3 లక్షలు ఇవ్వాలి. అడ్వాన్స్‌గా రూ. 50 వేలు, జాబ్‌లో చేరాక రూ.2.50 లక్షలు ఇవ్వాలి' అంటూ మహిళా ఉద్యోగార్థులను మోసం చేసిన ఉదంతం జనగామ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనగామ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తాజాగా జరుగుతున్న ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌లో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫోన్లు చేస్తూ ఉద్యోగానికి ఎంపిక అయ్యారంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు. వివరాల్లోకెలితే.. జనగామ జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో 32 పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ అయింది. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు, ఇతరత్రా కారణాల వల్ల నియామక ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. కాగా.. తాజాగా నియామక ప్రక్రియను వైద్యాధికారులు ప్రారంభించారు. దీన్ని ఆసరాగా చేసుకున్న గుర్తు తెలియని నేరగాళ్లు అభ్యర్థుల నుంచి డబ్బుల వసూళ్లకు తెర లేపారు. స్టాఫ్ నర్సు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న ముగ్గురు మహిళా అభ్యర్థులకు ఇటీవల ఓ ఆగంగకుడు కాల్ చేశాడు. తాను జిల్లా వైద్యాధికారి సీసీగా ఏడేళ్లుగా పనిచేస్తున్నానంటూ ఫోన్‌లో పరిచయం చేసుకున్నాడు. 'మీరు స్టాఫ్ నర్సు ఉద్యోగానికి ఎంపిక అయ్యారు' అంటూ నమ్మబలికాడు. ఉద్యోగం కావాలంటే రూ. 3 లక్షలు చెల్లించాలని, తక్షణమే అడ్వాన్స్ కింద రూ. 50 వేలు చెల్లిస్తే ఉద్యోగాన్ని కన్ఫార్మ్ చేస్తామని, లేదంటే వేరొకరికి ఇస్తామంటూ అభ్యర్థులకు షరతు పెట్టాడు. దీనిని నమ్మిన ఇద్దరు మహిళా అభ్యర్థులు ఒకరు రూ. 50 వేలు, మరొకరు రూ.20 వేల చొప్పున ఫోన్ పే ద్వారా ఆగంతకుడు చెప్పిన నంబర్‌కు పంపించారు. అనంతరం ఫోన్ చేయగా ఆగంతకుడు స్పందించలేదు. ఇదే క్రమంలో పాలకుర్తి మండలం శాతాపురానికి చెందిన తేజస్విని అనే అభ్యర్థికి ఈనెల 20న అదే విధంగా కాల్ వచ్చింది. దీంతో అనుమానం వచ్చిన ఆమె జనగామలోని డీఎంహెచ్‌వో కార్యాలయానికి ఈనెల 23న వచ్చి విషయాన్ని అధికారులకు చెప్పింది. దీంతో అప్రమత్తమైన అధికారులు డీసీపీ రాజమహేంద్రనాయక్‌కు ఫిర్యాదు చేశారు.



డబ్బులంటూ ఫోన్ చేస్తే ఫిర్యాదు చేయాలి

ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్లు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్ తెలిపారు. కొంతమందికి గుర్తు తెలియని వ్యక్తి ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఫోన్లు చేస్తూ డబ్బులు వసూలు చేశారని తెలిసిందన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉద్యోగినంటూ చెప్పి ఇద్దరు మహిళా అభ్యర్థుల నుంచి గుర్తు తెలియని వ్యక్తి రూ. 50 వేలు, రూ. 20 వేల చొప్పున వసూలు చేసినట్లు తెలిసిందన్నారు. మరో మహిళా అభ్యర్థితో అదేవిధంగా మాట్లాడగా అనుమానం వచ్చి ఆమె ఈనెల 23న జనగామకు వచ్చి మాకు విషయాన్ని తెలిపిందన్నారు. దీంతో ఈ విషయంపై అదే రోజు డీసీపీ రాజమహేంద్రనాయక్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఉద్యోగాల భర్తీలో ఎలాంటి డబ్బులు వసూలు చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయ అధికారులంటూ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి : డీఈవో



బచ్చన్నపేటలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో రాము

బచ్చన్నపేట, సెప్టెంబరు 28: విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని డీఈవో కె.రాము అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ ఆటల ద్వారా అలవడుతుందన్నారు. చదువులో రాణిస్తూ, ఆటల్లో ప్రతిభ చూపాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఎనిమిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు రెండు రోజుల పాటు ఆటపోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన జట్లకు కేటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకట్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ప్రథమస్థానంలో నిలిచిన జట్లను జిల్లా కేంద్రంలో జరగబోయే పోటీలకు పంపుతున్నట్టు ఎంఈవో వెంకట్‌రెడ్డి తెలిపారు.

చీటూరులో పేలిన బ్యాటరీ స్కూటర్

- ఇంటి ఆవరణలో ఎగసిపడిన మంటలు
- 5 క్వింటాళ్ల పత్తి దగ్ధం.. స్వల్పంగా కారు ధ్వంసం



బ్యాటరీ పేలి నిప్పంటుకున్న స్కూటర్‌ను చల్లార్చుతున్న బాధితులు

లింగాలఘణపురం, సెప్టెంబరు 28: లింగాలఘణపురం మండలం చీటూరులో అంబటి నాగిరెడ్డి అనే రైతుకు చెందిన బ్యాటరీ స్కూటర్ శనివారం తెల్లవారుజామున చార్జింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు భారీశబ్ధంతో పేలిపోయింది. దీంతో స్థానికులు తీవ్రభయాం దోళనకు గురయ్యారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డి అనే రైతు గతేడాది సెల్లో గార్డ్ అనే బ్యాటరీ స్కూటీని రూ. 1.20 లక్షలకు కొనుగోలు చేశాడు. కాగా కొనుగోలు చేసిన మూడు నెలలకే బ్యాటరీ పాడైందని షోరూమ్‌లో సంప్రదించగా వారం రోజుల క్రితం మరో రూ. 30వేలు తీసుకుని కొత్తబ్యాటరీ బిగించి ఇచ్చారు. కాగా శనివారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో నాగిరెడ్డి బ్యాటరీ చార్జింగ్ చేసి కాసేపు వాకింగ్ చేస్తుండగా భారీ శబ్ధంతో పేలిపోయింది. వెంటనే వచ్చి పరిశీలించగా బ్యాటరీ బైక్ మంటల్లో చిక్కుకుంది. ఆ మంటలు ఇంట్లో వ్యాపించి పక్కనే ఉన్న సుమారు 5క్వింటాళ్ల పత్తి నిల్వలు దగ్ధమయ్యాయి. అంతే కాకుండా పక్కనే పార్కింగ్ చేసిన కారు కూడా స్వల్పంగా ధ్వంసమైనట్లు బాధితులు తెలిపారు. చుట్టుపక్కల వారు వెంటనే అప్రమత్తమై నీళ్లు చల్లడంతో మంటలు చల్లారినట్లు తెలిపారు.





విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి

▸▸ ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్


మాట్లాడుతున్న మూగల కుమార్ యాదవ్

న్యాశాయంపేట, సెప్టెంబరు 28: విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఇంటర్‌నెట్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ అన్నారు. ఫైన్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్‌లోని డీకన్వెన్షన్ హాల్‌లో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాన్స్‌లు చేస్తూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం చైర్మన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులే భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. వేడుకలలోఫైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు పి.రాజేంద్ర కుమార్, జక్కుల శ్రీనివాస్, మూగల రమ, మూగల రమేష్ యాదవ్, ప్రిన్సిపల్స్ మారబోయిన రాజుగౌడ్, కె.శ్రీనివాసన్, ప్రశాంత్, సంధ్య, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

▸▸ హనుమకొండ, వరంగల్ జిల్లా జడ్జిలు

▸▸ లోక్ అదాలత్‌లో 11,618 కేసుల పరిష్కారం

వరంగల్ లీగల్, సెప్టెంబరు 28: రాజీ మార్గం ద్వారా కక్షిదారులు కేసులు పరిష్కరించుకోవాలని, తద్వారా వివాదాలకు స్వస్తి పలకాలని వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు బీవీ నిర్మల గీతాంబ, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి జడ్జి అపర్ణాదేవి సూచించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో వారు పాల్గొని స్నేహపూర్తిత వాతావరణంలో ఇరు పక్షాలకు ఆమోద యోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొందాలని వారు సూచించారు. పలు మార్లు కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యయ ప్రయాసాలకు పాల్పడకుండా జాతీయ లోక్ అదాలత్ సహకరిస్తుందని వారు పేర్కొన్నారు. కక్షిదారుల కేసుల పరిష్కారంలో న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని న్యాయమూర్తులు సూచించారు.

కాగా, జాతీయ లోక్ అదాలత్ ఆదేశానుసారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాల జాతీయ లోక్ అదాలత్‌లో 11,618 కేసులు పరిష్కరించారు. వరంగల్ జిల్లాలో 9 బెంచిలను ఏర్పాటు చేసి 106 సివిల్ కేసులు, 66 రోడ్డుప్రమాద బీమా కేసులు, 3,771 క్రిమినల్ కేసులు, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 40 పరిష్కరించారు. అదే విధంగా 2,311 విద్యుత్ శక్తి పీఎల్‌సీ కేసులు కూడా పరిష్కరించారు. హనుమకొండ జిల్లాలో 8 బెంచిలు ఏర్పాటు చేసి సివిల్ కేసులు ఏడు, ఎంటీవోపీ కేసులు 67, 7625 క్రిమినల్ కేసులు, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 42 పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు తమతమ బెంచిల ద్వారా కేసులు పరిష్కరించి సహకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో బాలుడి కిడ్నాప్

▸▸ దర్యాప్తు చేస్తున్న పోలీసులు


వివరాలు తెలుపుతున్న బాధితులు

కాజీపేట, సెప్టెంబరు 28 : భార్యభర్తల గొడవ పడుతుండగా.. ఇదే అదునుగా భావించిన ఓ జంట.. బాలుడిని తీసుకుని ఉడాయించారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తమ కుమారుడిని ఎవరో ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రంగశాయిపేటకు చెందిన ఎస్‌కే మసూద్, కౌసర్ దంపతులకు అయాన్, ఇఫ్తార్ ఇద్దరు కుమారులు. కుమారులను తీసుకుని శుక్రవారం జనగామకు వెళ్లేందుకు కాజీపేట రైల్వేస్టేషన్‌కు వచ్చారు. అప్పటికే రైళ్లు వెళ్లిపోవడంతో బస్సులో వెళ్లేందుకు కాజీపేట చౌరస్తా సమీపంలోకి వచ్చారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య గొడవ చోటుచేసుకుంది. భార్య కౌసర్ తన చిన్నకుమారుడు ఇఫ్తార్‌ను తీసుకుని కాస్త ముందుకు వెళ్లింది. మసూద్ తమ ఐదేళ్ల పెద్ద కుమారుడు అయాన్‌ను అక్కడే ఉన్న ఓ జంటకు అప్పగించి భార్యను వెనక్కి తీసుకురావడానికి వెళ్లాడు. అతడు భార్యను తీసుకువచ్చేలోపు పెద్దకుమారుడిని అప్పగించిన దంపతులు బాబును తీసుకుని ఉడాయించారు. బాధితులు కాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్టోబరు 2న జిల్లా స్థాయి చెస్ టోర్నీ

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 28: తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ చెస్‌సమాఖ్య ఆధ్వర్యంలో అక్టోబర్ 2న హనుమకొండ కేఎల్‌ఎన్ రెడ్డి కాలనీలోని తుషార హైస్కూల్‌లో జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ స్థాయి అండర్-15 బాల బాలికల విభాగంలో నిర్వహించనున్న రెండోర్యాంకింగ్ చెస్ టోర్నీలో 1జనవరి 2009 సంవత్సరం, ఆ తరువాత జన్మించి వారు అర్హులని తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకై 9059522986 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.









రచ్చబండ ఏడబాయె..

- ఊరు ముచ్చట్లకు వేదికగా రచ్చబండలు, సావటి గద్దెలు
- గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని రకాల చర్చలకు కేంద్రాలు
- టెక్నాలజీ యుగంలో పలు ప్రాంతాల్లో కనుమరుగు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

పల్లె అంటేనే ఐక్యతకు మారు పేరు. నక్సలిజం, కమ్యూనిజం, కాషాయిజం అన్ని ఇజాలు కలిసిన ప్రజలు సహజీవనం చేసే ఓరుగల్లులో ప్రతీ గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. ఒకప్పుడు ఊరూరా రచ్చబండలు, సావటి గద్దెలు, ధర్మశాలలు ఉండేవి. నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న గ్రామాలతో పాటు మైదాన ప్రాంతాల పల్లెల్లోనే ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలకు కాలక్షేపంగా కూడా రచ్చబండలు పనిచేసేవి. ఎప్పుడూ ఓ పదిమంది సావటి గద్దె, రచ్చబండలపై కూర్చుని ఊరుముచ్చట్లతో పాటు రైతు సమస్యలు, రాజకీయాల గురించి మాట్లాడుకోవటం ప్రతీ ఊళ్లో కనిపించే దృశ్యాలే. పండుగలొచ్చినా.. పబ్బులొచ్చినా.. గ్రామంలో ఏ సంఘటన జరిగినా సమాచారం మొత్తం ఈ రచ్చబండలకు చేరేది. ఊళ్లో ఏ గల్లీలో చిన్న గొడవలైనా, భార్యాభర్తల పంచాయితీ అయినా సరే.. సావటిల్లో చర్చనీయాంశంగా మారేది. ఇప్పుడే సాంకేతికత బాగాపెరిగిపోడటంతో యువతతోపాటు నడివయస్సువారు కూడా సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. పక్కోడి కష్టం కంటే సెల్‌లో సోల్లుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయినప్పటికీ అక్కడక్కడా అనేక గ్రామాల్లో ఇంకా ఈ రచ్చబండ సంస్కృతి దర్శనమిస్తుండగా, మరికొన్ని చోట్ల సావటిలు వెలవెల పోతున్నాయి.



శాయంపేట మండలం హుస్సేన్‌పల్లిలో రచ్చబండ వేదిక

రచ్చబండలపై సమయం తెలిసేది కాదు..

కసిరెడ్డి రఘోత్తంరెడ్డి, నవాబుపేట



గ్రామాల్లో పాత రోజులే బాగుండేవి. మా గ్రామంలో అప్పటి సర్పంచ్ కాల్వ లక్ష్మారెడ్డి ఇంటి వద్ద రచ్చబండ ఉండేది. అక్కడ కూర్చుంటే సమయం తెలిసేది కాదు. కథలు, నాటికలు, గ్రామ సమస్యలు, తగాదాల పరిష్కారాలతో సమయం తెలిసేది కాదు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం రచ్చబండ కాడ కూర్చొని ఒకరి ఇబ్బందులు, సమస్యలు మరొకరితో చెప్పుకునే వాళ్లం. ఉమ్మడి కుటుంబాలు ఉండటంతో అందరూ కలిసి ముచ్చట్లు చెప్పుకునేటోళ్లం. ఇప్పుడు స్వార్థాలు పెరిగాయి. కాలక్షేపానికి నలుగురితో కలిసి ముచ్చటించే సమయం దొరకడంలేదు. అలాంటి ప్రత్యేక స్థలాలు లేవు. - చిట్యాల

చెట్టు కిందే అన్ని సమస్యలకు పరిష్కారం

రచ్చబండ అంటే సామాన్యంగా భారీ చెట్ల కింద ఏర్పాటు చేసే పంచాయితీ కేంద్రం గ్రామస్థులు కలుసుకునే ప్రదేశంగా, వారి సమస్యలను చర్చించే వేదికగా, పంచాయతీ కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశంగా ఇవి ఉపయోగపడేది. చాలా గ్రామాల్లో రచ్చబండలు ఉండేవి. అక్కడ వెలువడే తీర్పును ప్రజలు పరమావధిగా భావించేవారు. విడాకులు, వరకట్నం, భూపంచాయతీలు, ప్రేమ వివాహాలు, గట్ల పంచాయతీ ఇలా రోజు ఊరిలో జరిగే ఏదో వివాదాన్ని అక్కడ పరిష్కరించేవారు. ఇరు వర్గాలకు రాజీ కుదిర్చేవారు. - వెంకటాపూర్(రామప్ప)

గ్రామాభివృద్ధి చర్చలకు వేదికలుగా ఉండేవి

కత్తాల రాంచందర్‌రావు, ధర్మరావుపేట



నా చిన్ననాటి హయాంలో గ్రామాలు, తండాల్లో పెద్దపెద్ద వృక్షాల కింద చావడిలు, రచ్చబండలు ఉండేవి. నాడు గ్రామపెద్దలు, వృద్ధులు రచ్చబండల వద్ద కాలక్షేపంతో పాటు ఊరు బాగోగుల కోసం ఉదయం, సాయంత్రం వేళ్లలో ఒక్కచోట పోగై చర్చించుకునేవారం. రాజకీయాలపై చర్చలు జరిగేవి. ఒకొక్కరి బాగోగులు, యోగక్షేమాలు సైతం చర్చింకునేవాళ్లం. దీంతో గ్రామస్తుల మధ్య ఐక్యత, ఆపాయ్యత పెరిగేది. నేడు ఉరుకుల పరుగుల జీవితంతో పాటు, ఆధునిక సాంకేతికత పెరగడంతో టీవీలు, సెల్‌పోన్ల వినియోగం పెరగడంతో ఎవరి ఇంట్లో వారే ఉంటున్నారు. అదేవిదంగా గ్రామాల నుంచి ఉపాధి కోసం పట్నాలవైపు వెళ్తుండటంతో రచ్చబండలు, గ్రామాల్లోని ప్రధాన కూడల్లోని చావడీలు కనుమరుగయ్యాయి. - ఖానాపురం

ఆనాటి ముచ్చట్లు ఏమాయే..

వెలవెలబోతున్న రచ్చబండ వేదికలు

గ్రామీణ ప్రాంతాల్లో రచ్చబండ ముచ్చట్లు కాలక్రమేణా మాయమై పోతున్నాయి. గ్రామంలో ఏ నలుగురు కలిసినా సహజంగా మర్రి, వేప, రాల చెట్ల కింద రచ్చబండపై కూర్చుని, ముచ్చట్లు పెట్టుకుంటూ కాలక్షేపం చేసేవారు. ఊరు సంగతులు.. వ్యవసాయం ఎట్లా ఉంది.. పిల్లగాండ్లు ఏడ సదువుతున్నారు.. ఏం చేస్తున్నారు.. గ్రామంలో సమస్యలు.. నాయకుల పనితీరు.. గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు రాజకీయపార్టీల అనుకూల, వ్యతిరేక విషయాలు ఇలా అనేక విషయాలను చర్చించుకునేవారు. ఇవే కాకుండా కుటుంబ, గ్రామ, భూమి, తదితర తగాదాలను సైతం రచ్చబండల ద్వారా పరిష్కరించుకున్న సందర్భాలు అనేకం. ఇలాంటి నేపథ్యమున్న రచ్చబండలు క్రమేణా గ్రామస్తుల ముచ్చట్లకు దూరమయ్యాయి. సాంకేతిక పెరగడంతో పిల్లల నుంచి మొదలు వృద్ధుల వరకు స్మార్ట్ ఫోన్, టీవీ, కంప్యూటర్లకు అలవాటు పడిపోయారు. ఒకరితో మరొకరు సమయం గడపడమే మర్చిపోతున్నారు.

మాట్లాడుకుంటూ రేడియోలో వార్తలు వినేవాళ్లం

బయ్యు సాంబయ్య, కొప్పుల



గ్రామస్తులంతా రచ్చబండపై కూర్చుని అన్ని విషయాలు మాట్లాడుకుంటూ.. రేడియోలో వార్తలు విని, ఆ వార్తలపై చర్చించుకునేవాళ్లం. కానీ నేడు రచ్చబండ వద్దకు రావడానికి కూడా ఎవరికీ సమయం లేకుండా పోయింది. భవిష్యత్తు తరాలకు రచ్చబండ అనే పదమే తెలియని పరిస్థితి నెలకొంది.

ఆ రోజులే బాగుండేవి..

భూతాల వీరయ్య, హుస్సేన్‌పల్లి



గ్రామంలోని విషయాలన్నీ రచ్చబండపై కూర్చుని ఒకే కుటుంబంలాగా రాత్రి పొద్దుపోయేవరకు మాట్లాడుకునే వాళ్లం. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ఆరోజులే బాగుండేవి. నేడు కనీస పలకరింపులే కరువయ్యాయి. - శాయంపేట

పండుగ రోజుల్లో రైల్వే ప్రయాణికులకు కొత్త కష్టాలు

- కాజీపేటలో ఇంటర్‌లాక్ పనులు
- 47 పండుగ స్పెషల్ రైళ్లు రద్దు
- అక్టోబరు 2 నుంచి తిరుపతికి స్పెషల్ రైలు



కాజీపేట రైల్వే స్టేషన్‌లో రద్దీ

కాజీపేట, సెప్టెంబరు 28: దసరా, దీపావళి పండుగ రోజులు వస్తున్నాయి. అక్టోబరు 2నుంచి విద్యా సంస్థలకు సెలవులు మొదలుకానున్నాయి. సొంతూళ్లకు వెళ్లే రైల్వే ప్రయాణికులకు ఈసారి కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. హసన్‌పర్తి-వరంగల్, హసన్‌పర్తి-కాజీపేట మీదుగా బైపాస్ రైల్వే లైన్ల నిర్మాణంతో ఈ రూట్లలో పండుగకు ప్రకటించిన 47 ప్రత్యేక రైళ్లను రద్దు చేశారు. దీంతో గూడ్స్ రైళ్లను రీ షెడ్యూల్ చేసి మరీ ప్రత్యేకంగా పండుగ రైళ్లను అతి కష్టం మీద కొన్ని రైళ్లను నడపడానికి ప్రణాళికలు చేస్తున్నారు. 38 రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నారు. అసలే ప్రత్యేక రైళ్లు సరిపోని తరుణంలో 47 పండుగ స్పెషల్ రైళ్లు రద్దు కావడంతో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు మరిన్ని కష్టాలు తప్పేలా లేవు.

దసరాకు కాజీపేట మీదుగా తిరుపతికి ప్రత్యేక రైళ్లు

అక్టోబరు 2 నుంచి కాజీపేట మీదుగా సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ మీదుగా 28 సర్వీస్‌లను నడిపించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. (07041) సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడిచే ఈ స్పెషల్ రైళ్లు అక్టోబరు 2, 4, 9, 11, 16, 18, 23, 25, 30, నవంబరు 1, 6, 8, 13, 15 వ తేదీల్లో నడవనుంది, ఈ రైలు సికింద్రాబాద్‌లో సాయంత్రం 5.50 నిమిషాలకు బయలుదేరి కాజీపేట జంక్షన్‌కు సాయంత్రం 7.52కు చేరకుంటుంది. (07042) తిరుపతి - సికింద్రాబాద్ స్పెషల్ రైలు అక్టోబరు 3, 5, 10, 12, 17, 19, 24, 28, 31, నవంబరు 2, 7, 9, 14, 16, తేదీల్లో నడవనుంది. ఈ రైలు నిర్ణయించిన తేదీల్లో తిరుపతిలో ఉదయం 9.40 నిమిషాలు బయలుదేరి మరునాడు ఉదయం 5.23కు కాజీపేటకు చేరుకుంటుంది. ఈ స్పెషల్ రైళ్లకు అప్ అండ్ డౌన్ రూట్లలో కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు.

ప్రతీ సోమవారం గచ్చిబౌలికి ప్రత్యేక బస్సు

బాలసముద్రం, సెప్టెంబరు 28: వరంగల్, హనుమకొండ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు గచ్చిబౌలి ప్రాంతానికి ప్రయాణిస్తుంటారని, వారికి సౌకర్యంగా ప్రతీ సోమవారం హనుమకొండ నుంచి గచ్చిబౌలికి ప్రత్యేక రాజధాని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఈ బస్సు ప్రతీ సోమవారం ఉదయం 5గంటలకు హనుమకొండ నుంచి బయలుదేరి ఉప్పల్, జేబీఎస్, కూకట్‌పల్లి, జేఎన్‌టీయూ, హైటెక్‌సిటీ, గచ్చిబౌలి వరకు చేరుకుంటుందని టికెట్ ధర రూ.450 అని, ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఉద్యోగస్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డీఎం కోరారు.

ప్రకృతి ప్రకోపం ఛేదించేనా?

- క్షణాల్లో కుంభవృష్టి వానలు.. నిమిషాల్లోనే జల ప్రళయాలు
- అడవిలో వాయుగుండాలతో పెను విధ్వంసం
- 50వేలకు పైగా చెట్లు నేలకూలినా చిన్న ప్రాణికీ హాని జరగని వైనం
- ఉమ్మడి జిల్లాలో ఈ వైపరిత్యాలకు కారణాలపై చర్చోపచర్చలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కొన్నేళ్లుగా ఓరుగల్లు పరిసరాల్లో ప్రకృతి విధ్వంసం దేనికి సంకేతాలనే చర్చ జరుగుతోంది. ఆగస్టు 31న సాయంత్రం మేడారం అడవుల్లో ఏకకాలంలో కుంభవృష్టి వానతో పాటు పెనుగాలులు సృష్టించిన బీభత్సం పర్యావరణ శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ఈ ప్రకృతి విధ్వంసం వెనుక ఉన్న రహస్యాలను కనుగొనేందుకు శాస్త్రీయ కారణాలపై శాస్త్రవేత్తలు విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు, ఫారెస్ట్ రిటైర్డ్ అధికారులు, జాతీయ వాతావరణ పరిశోధన ప్రయోగశాల (ఎన్‌ఏఆర్‌ఎల్) ఎన్‌జీఆర్‌ఐ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్‌ఎస్‌సీ), ఐఎండీ శాస్త్రవేత్తలు టోర్నడోలపై అధ్యయనం చేస్తున్నారు. వరంగల్ నిట్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు సైతం ఈ ప్రకృతి విధ్వంసం వెనుక ఉన్నకారణాలను తెలుసుకునే పనిలో పడ్డారు.

వాస్తవానికి మేడారం అడవుల్లోకి జాతరకు ఒకప్పుడు ఎడ్ల బండ్లపైనే వచ్చేవారు. కానీ పదిహేనేళ్లుగా వాహనాల రద్దీ పెరిగింది. తద్వారా పెరిగిన గాలి కాలుష్యం వాతావరణ సమతుల్యతను దెబ్బతీయటంతో పాటు కార్బన్ డయాక్సైడ్, మీథేన్ లాంటి విషవాయువులు సరస్సులు, చెరువులు, సముద్రాలు, గోదావరి నీటి తేమని పైకి వెళ్లకుండా కట్టడి చేస్తుందని, ఫలితంగా గాలిలో పయనించి తేమ పొరలా ఏర్పడి వర్షం రూపంలో ఒకేచోట (క్లౌడ్‌బరస్ట్) కుంభవృష్టిగా పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనినే గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌గా కేయూ ప్రొఫెసర్ ఒకరు అభివర్ణించారు. ఈ కారణంతోనే ములుగు జిల్లా లక్ష్మీదేవిపేటలో గతేడాది జూలై 27వ తేదీన 64.98సె.మీ వర్షం కురిసి ఉండవచ్చుననే అభిప్రాయాలను పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం మండలాల్లో మేఘాలు ఇళ్లపైకి రావడానికి, చిలుకలగుట్టపైన ఏర్పడిన సుడిగాలికి కూడా ఇదే కారణమై ఉండొచ్చనే చర్చ జరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది ఆగస్టు 31న బంగాళాఖాతంతో పాటు అరేబియా సముద్రంలో ఏర్పడిన వాయుగుండం పెనుగాలులు సుడులుగా మారి మేడారం అడవుల్లో విధ్వంసం సృష్టించి ఉండవచ్చుననే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. భారీగా వృక్షసంపద నష్టానికి ప్రధాన కారణం చెట్ల ఎదుగుదల కూడా ఒకటిగా చెబుతున్నారు. మేడారం అడవుల్లో నేల గట్టిగా ఉండటంతో చెట్ల వేర్లు లోపలికి వెళ్లకుండా.. పక్కకు పాకి ఉంటాయని, సక్రమంగా భూమితో పట్టు లేకపోవడంతో పెనుగాలులకు త్వరగా నేలకూలే అవకాశం కూడా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈఏడాది ఆగస్టు 31న ఏర్పడిన విధ్వంసం టోర్నడోల వల్ల కాదని కొందరు వాదిస్తుంటే.. మరికొంత మంది శాస్త్రవేత్తలు మాత్రం పెనుగాలులే కారణంగా చెప్పుతున్నారు. దీనిపై శాస్త్రవేత్తలు లోతుగా పరిశోధనలు చేస్తుండటంతో ఓరుగల్లు ఏజెన్సీలోనే ప్రకృతి ప్రకోపానికి కారణం తెలుస్తుందనే చర్చ జరుగుతోంది.

వైపరిత్యాలను జంతువులెలా గుర్తించాయో..?

మేడారం అడవుల్లో ఆగస్టు 31న భారీ పెనుగాలుల విధ్వంసానికి భారీ వృక్షాలు నేలకూలినప్పటికి అడవి జంతువులేవీ మృత్యువాత పడకపోవడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 80వేలకు పైగా చెట్లు నేలకొరిగ్గా.. ఎక్కడా కూడా చిన్నపాటి జంతువు మృతి చెందిన ఆనవాళ్లు కనిపించలేదు. దీనికి కారణం జంతువులు, పక్షులు ప్రకృతి వైపరీత్యాల రాకను ముందే పసిగడతాయని అర్థమవుతోంది.

2023 జూలై 27న కుంభవృష్టి వాన లకు మోరంచ, కొండాయి వాగుల్లో భారీగా వరద వచ్చి ఇళ్లను ముంచెత్తినప్పటికి మానవులు ముందుగా నష్టాన్ని అంచనా వేయలేక పోయారు. ఆ సమయంలో తాడుతో కట్టేయకుండా వదిలేసి ఉన్న పశువులు ముందే వరద విధ్వంసాన్ని పసికట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయాయి. కట్టేసి ఉన్న పశువులు అరుస్తూ తమ యజమానులను అప్రమత్తం చేయడం గురించి ఇప్పటికీ చర్చించుకుంటారు.

గ్లోబల్ వార్మింగ్ వల్లే వైపరిత్యాలు

ప్రొఫెసర్ ఎస్.జ్యోతి, కెమిస్ట్రీ, ప్రిన్సిపాల్ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజి హనుమకొండ



పట్టణీకరణ, పారిశ్రామీకరణ పెరగటంతో వాతావరణ కాలుష్యం పెరగడం, గ్లోబల్ వార్మింగ్ వల్లే ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి. గతంలో మేడారం అడవుల్లోకి ఎడ్లబండ్లపై వెళ్లేవారు. ప్రస్తుతం వాహన కాలుష్యం పెరిగింది. దీనికి తోడు వాతావరణంలో విషవాయువులు పెరిగి, సముద్రాల నుంచి తేమ పైకి వెళ్లకుండా అడ్డు పడుతున్నాయి. దీంతో ఆసాధారణ వర్షాలు పడుతున్నాయి. ములుగు ఏజెన్సీలో కొద్దిగా చెట్లు ఎక్కువగా ఉండటంతో గాలి ద్వారా ఈ ప్రాంతంలో కుంభవృష్టి వానలు కురుస్తున్నాయి. వైపరీత్యాలను గుర్తించే శక్తి జంతువులకు ఉన్న కారణంగానే మేడారం అడవుల్లో వేల చెట్లు నేలకూలినా జంతువులకు ఎలాంటి ప్రాణ జరగలేదు.

వాతావరణ అసమతుల్యం వల్లే..

ప్రొఫెసర్ ఎన్.రామస్వామి, బయోటెక్నాలజీ, కాకతీయ విశ్వవిద్యాలయం



వాతావరణంలో అసమతుల్యమే ప్రకృతి వైపరీత్యాలకు ప్రధాన కారణం. మన ప్రాంతంలో ఉండాల్సినంత వృక్ష సంపద లేకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగటం కూడా ఓ కారణం కావొచ్చు. అయితే మేడారం అడవుల్లో టోర్నడోల వల్ల చెట్లు నేలకూలి పోకపోవచ్చు. దీనిపై లోతుగా పరిశోధనలు జరుగుతున్నాయి. సాధారణంగా గాలిలో అధిక పీడనంవల్ల ఇలాంటి వైపరీత్యాలు ఏర్పడుతుంటాయి. ఇలాంటి సంఘటనలో తొలిసారిగా చూశా. అయితే సింగపూర్‌లో ఉన్న కొత్త టెక్నాలజీతో నేలకూలిన చెట్లను తిరిగి బతికించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ దిశగా ప్రయత్నాలు చేయాలి.

క్రికెట్ క్రీడాభివృద్ధికి ప్రణాళికలు

- కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి
- సందడిగా అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కుడా చైర్మన్ ఇనుగాల

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 28: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన క్రికెటర్లను వెలికితీయడంతోపాటు జిల్లాలో క్రికెట్ క్రీడాభివృద్ధికి త్వరలోనే ప్రణాళికలు రూపొందిస్తామని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి స్పష్టంచేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల అండర్-19 బాలుర క్రికెట్ పోటీలను కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారులను తీర్చిదిద్దేలా జిల్లాలో క్రికెట్ క్రీడను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొగిలిచర్ల క్రికెట్ క్రీడా మైదానంతో పాటు కోమటిపల్లిలోని ఫోర్ట్ క్లబ్ క్రికెట్ మైదానంలో అంతర్ జిల్లా స్థాయిలో 8జట్లు పాల్గొంటాయని, వీటికి అక్టోబర్ 5వరకు క్రికెట్ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, ఉపాధ్యక్షుడు ఖాజా, మాజీ కార్యదర్శి ఉదయభానురావు, సభ్యులు తోట రాము, మట్టెడ కుమార్, బండారి ప్రభాకర్, రామకృష్ణ, అభినవ్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, తొలిరోజు వరంగల్ - మహబూబ్‌నగర్ జట్ల మధ్య నిర్వహించిన పోటీలో అతిథ్య వరంగల్ జిల్లా ఓటమి చెందింది. మెదక్-నల్లగొండ జట్ల మధ్య జరిగిన పోటీల్లో నల్లగొండ జట్టు విజయం సాధించింది.

గురుకులాల్లో చాక్‌డౌన్-పెన్‌డౌన్

హనుమకొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వరంగల్ యాకూత్‌పుర గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు గురుకుల విద్య జేఏసీ పిలుపు మేరకు శనివారం టీటీఆర్‌ఈఐటీఏ ఆధ్వర్యంలో చాక్‌డౌన్-పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు విధులకు హాజరై బోధన, కార్యాలయ పనులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారా గురుకుల సెక్రెటరీకి మెమోరాండం సమర్పించారు. తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రుషీకేశ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీహెచ్. సతీశ్‌కుమార్, స్థానిక యూనిట్ అధ్యక్షుడు ఇ.రాజన్న, సీనియర్ ప్రిన్సిపాల్ బి.మధు, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ భవానీ పాల్గొన్నారు.

పేద ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం


కలెక్టర్‌తో చర్చిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

జనగామ రూరల్, సెప్టెంబరు 28: బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిరుపేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకోని దగా చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి మండలంలోని తొర్రూర్‌లో నిరుపేదలకు అందజేసిన డబుల్‌బెడ్ రూం తగాదాలను పరిష్కరించాలని కోరుతూ శనివారం దయాకర్‌రావు లబ్దిదారులతో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం దయాకర్‌రావు విలేఖర్లతో మాట్లాడారు. బీఆర్‌యస్ పార్టీ హయంలో తాను పార్టీలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూంలను అందించడం జరిగిందన్నారు. పేదలకు పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను గుంజుకోవడం ప్రజాస్వామ్య విరుద్దమన్నారు. కేసీఆర్ హయంలో పాలకుర్తి అన్ని హంగులతో అబివృద్ధి చేయడం జరిగిందని, బమ్మెర పోతన, వాల్మీడి ఆలయం, చెక్‌డ్యాంలు పెండింగ్‌లో ఉన్నాయని నిలిచిన పోయిన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ


కార్డెన్ సెర్చ్ సందర్భంగా మాట్లాడుతున్న ఏసీపీ భీంశర్మ

రఘునాథపల్లి, సెప్టెంబరు 28: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలు సైబర్ మోసాలకు బలికాకుండ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంసింగ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్ స్టేషన్, కంచనపల్లి రోడ్డు, గ్రామంలో వరంగల్ సీపీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా భాగంగా కిరాణ, పాన్ షాపులలో గుట్కా, బెల్టు షాపులలో మద్యం సీసాల అమ్మకాలతో పాటు వాహనాల తనిఖీ చేసి సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు బెల్టు షాపులలో దొరికిన మద్యం సీసాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని, సైబర్ మోసానికి గురయితే వెంటనే 1930 నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేటట్లు తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రఘునాథపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలోని లింగాలఘణపురం, చిలూపూర్, రఘునాథపల్లి మండలాల పరిధిలో గడచిన పన్నెండు నెలలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 55 మంది మృతి చెందారని, 36 మంది సైబర్ మోసాలకు గురయ్యారని తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సిఐలు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, వేణు, ఎస్ఐలు నరేష్, శ్రావణ్, సుమారు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నీటిని విడుదల చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబరు 28: రిజర్వాయర్ నీటిని విడుదల చేయాలని మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పసరమడ్ల రైతులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతిప్రతం అందజేశారు. వర్షాలకు లేక పంటలు దెబ్బతింటున్నాయని బొమ్మకూర్ రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను అందుకోవాలని కోరారు. స్పదించిన కొమ్మూరి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో రైతులు కొమ్మూరికి కృతజ్ఞతలు తెలిపారు

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: లయన్స్ పుట్టిన రోజు సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ, రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు గాదె నర్సింహులు అధ్యక్షతన క్లబ్ పూర్వ అధ్యక్షుడు బైరు వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా జిల్లా ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మేడ పూర్ణచందర్, శ్రీరాం శ్రీనివాస్, బండ బిక్షపతి, కాముని శ్రీనివాస్‌బాబు, దాసరి సుమన్, డాక్టర్ మోర్తాల దివ్య, సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: భగత్‌సింగ్ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలం లోని వడ్లకొండ గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ చిలువేరు హర్షవర్దన్ మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటును విరమించుకోవాలి


కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న యూపీఎస్‌సీ నాయకులు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల సర్దుబాటును విరమించుకోవాలని, ఆర్.సి.నం.1267, జీఓ.25 ఉత్తర్వులను సవరించాలని యూపీఎస్‌సీ (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూపీఎస్‌సీ నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక టీచరు, ఒక గది, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా నిబంధనలు రూపొందించి అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడితే వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, ఆ ప్రక్రియ ఆలస్యమైతే విద్యా వాలంటీర్లను నియమించాలి కానీ అశాస్త్రీయంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. జీఓ.నం.25 లోని నిబంధనలు వెంటనే సవరించాలని, లేని పక్షంలో ఉపాధ్యాయులతో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. నిరసన కార్యక్రమంలో యూపీఎస్‌సీ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర బాధ్యులు డి.శ్రీనివాస్, జిల్లా నాయకులు బి.లక్ష్మయ్య, పి.చంద్రశేఖర్‌రావు, ఇ.రాంరెడ్డి, శాడ రవి, నల్లనాగుల రాజు, ఎ.శ్రీనివాసరావు, వి.దివాకర్‌రెడ్డి, అంకుశావలి, కృష్ణమూర్తి, జగ్గారెడ్డి, సత్యనారాయణరెడ్డి, జాటోతు వెంకన్న, యాదయ్య, జి.శ్రీనివాస్, మహేష్, టి.శ్రీనివాస్, నాగేందర్, రాజారెడ్డి, లక్ష్మణ్‌జీ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన


కొడకండ్ల : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీపీవో స్వరూప

లింగాలఘణపురం, సెప్టెంబరు 28: తడి చెత్తను, పొడి చెత్తను మహిళలు ఇంట్లోనే వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో చెత్తబుట్టల ద్వారా వేర్వేరుగా వేయాలని జిల్లా పరిషత్ సీఈవో సరిత అన్నారు. శనివారం లింగాలఘణపురం మండలం సిరిపురంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వయం సమాయక సంఘాలకు తడి చెత్త-పొడి చెత్తపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తడి చెత్తను పొడి చెత్తను ఎట్టి పరిస్థితుల్లో కూడా ఒకే బుట్టలో నిల్వ చేయొద్దని సూచించారు. ఇప్పటికే గ్రామపంచాయతీల ద్వారా పంపిణీ చేసిన రెండు వేర్వేరు బుట్టల్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి ప్రతీ రోజు ఇంటి ముందుకు వచ్చే ట్రాక్టర్‌లో పడేయాలని సూచించారు. అవగాహన సదస్సు అనంతరం కొద్ది మంది మహిళల ఇళ్లను సందర్శించిన సీఈవో సరిత ప్రయోగాత్మకంగా పరిశీలించి మిగతా మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, ఏపీఎం శంకరయ్య, సీసీ శ్రీకాంత్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

● కొడకండ్ల : మండలంలోని నర్సింగాపురం గ్రామంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా జనగామ డీపీవో స్వరూప పాల్గొని మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త సేకరణపై మహిళా సంఘ సభ్యులు ఇంటింటికీ వెళ్ళి మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి,పంచాయతీ కార్యదర్శి ఘంటా శ్రీనివాస్, ఐకేపీ సీసీ డి.సోమయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు , కారోబార్లు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్, కేజీబీవీలలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: తెలంగాణ మోడల్ స్కూల్ జఫర్‌గడ్, కేజీబీవీ - నర్మెటలో పని చేసేందుకు అర్హులైన వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ డీఈవో శనివారం ఒక ప్రకటనలో కోరారు. జఫర్‌గడ్ మోడల్ స్కూల్‌లో అదనపు వంట మనిషి, వాచ్ వుమెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వంటమనిషి పోస్టుకు (రూ.6500. జీతం) 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, వాచ్ ఉమెన్ పోస్టుకు (రూ.8710. జీతం) 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, జఫర్‌గడ్ మండలానికి చెందిన మహిళలు, నర్మెట కేజీబీవీలో వాచ్ ఉమెన్‌గా పని చేసేందుకు నర్మెట మండలానికి చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : డీఈవో

లింగాలఘణపురం, సెప్టెంబరు28: క్రీడలు విద్యార్థుల్లో మానసికోల్లాసానికి దోహదపడుతాయని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. శనివారం లింగాలఘణపురం మండల కేంద్రంలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ మండల స్థాయి అండర్-14, అండర్-17 క్రీడా ఎంపికల్లో భాగంగా జరిగిన క్రీడోత్సవాలకు జిల్లా విద్యాశాఖాధికారి రాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పడాల విష్ణుమూర్తి, కాంప్లెక్స్ హెచ్ఎం మల్లికార్జున్, హెచ్ఎం శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్లు కిష్టయ్య, అశోక్ పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల చేయూత

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: మండలంలోని యశ్వంతాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు చేయూతనందించారు. పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ప్రతినిధి ఎడమ సంజీవరెడ్డి రూ.1,90,000.లతో అదనపు తరగతి గది, స్టేజి నిర్మాణం చేయించారు. శనివారం జనగామ డీఈవో కె.రాము వాటిని ప్రారంభించి పాఠశాలకు అంకితం చేశారు కార్యక్రమంలో నరహరి, సుధాకర్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, కోశాధికారి కృష్ణ జీవన్ బజాజ్, పుట్ట హరికిషన్‌రెడ్డి, రేపూరి రమణారెడ్డి, రమణయ్య, తీరుపల్లి కృష్ణారెడ్డి, చిదురాళ్ల బాబు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

వేడుకగా వేంకటేశ్వర స్వామి వార కల్యాణం

చిలుపూర్, సెప్టెంబరు 28 : మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో చేపట్టిన కళ్యాణ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కాగా, ఆలయ ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ నేతృత్వంలోని పూజారుల బృందం వేదమంత్రాలనాలపించారు. అనంతరం కల్యాణంలో కూర్చున్న కుటుంబాలకు స్వామివారి శేష వస్త్రాలతో పాటు, తీర్థప్రసాదాలను ఉచితంగా అందజేశారు. అనంతరం మండలంలోని మల్కాపూర్‌కు చెందిన కేశిరెడ్డి కళ్యాన్‌రెడ్డి - అనుపమ దంపతులు స్వామివారికి మొక్కులు చెల్లించడంలో భాగంగా రూ 55 వేల విలువ గల వెండి పంచ పాత్రలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ ధర్మకర్త సంగోజు మోహనాచారి, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, విశాల్, గాదె రాజశేఖర్, మహేశ్, అన్నప్రసాద వితరణ దాతలు కటికనేని మట్టపల్లిరావు - వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 28 : గామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడంలో గ్రామ సహాయకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఇవో డి.సరిత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన వివిధ గ్రామాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా తదితర అంశాలపై వాటర్‌మెన్లకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి డిప్యూటీ సీఇవో సరిత హాజరై మాట్లాడారు. అనంతరం శిక్షణ పొందిన వాటర్‌మెన్‌లకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, మిషన్ భగీరథ ఏఈ అబ్దుల్ హసన్, ఎంపీవో వెంకటేశ్వర్లు, గుడిపాటి రాజ్‌కుమార్, మధు, శివ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యాకన్న, రాథోడ్, ఆర్య, వంశీ, మహేష్, అక్షిత్ పాల్గొన్నారు.

కొమ్మూరి ఆరోపణలు సరికావు..

జనగామ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తాము ప్రతిపక్ష ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వద్ద రూ. 3 కోట్లు తీసుకున్నట్లుగా చేసిన ఆరోపణలపై కొమురవెల్లి మల్లన్న గుడిలో ప్రమాణం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఆయన వ్యతిరేక వర్గం నేతలు సవాల్ విసిరారు. జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, సీనియర్ నాయకుడు దూడల సిద్ధయ్యగౌడ్ మాట్లాడారు. తాము పల్లా వద్ద డబ్బులు తీసుకున్నామని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని, నిరూపించకపోతే కొమ్మూరి రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు. ఇప్పటికైనా అందరినీ కలుపుకొని పోవాలని కొమ్మూరికి హితవు పలికారు. సమావేశంలో నాయకులు కొత్త కరుణాకర్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, గనిపాక మహేందర్, గంగరబోయిన మల్లేశ్, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, రామగళ్ల విజయ్, శ్రీధర్‌రెడ్డి, చిర్ర హన్మంతరెడ్డి, కాముని శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

రఘునాథపల్లి, సెప్టెంబరు 28: మండలంలోని సోమయ్యకుంటతండ గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కబొక్కలతండకు చెందిన నూనవత్ భాస్కర్ అనే రైతు ఆవు శనివారం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. సుమారు రూ.70 వేల విలువ గల ఆవు మృతి చెందిందని, విద్యుత్తు శాఖ అధికారులు ఆదుకోవాలని బాధిత రైతు భాస్కర్ రోదిస్తు కోరారు.

ఆర్టీసీ బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

లింగాలఘణపురం, సెప్టెంబరు28: మండలంలోని పటేల్‌గూడెం శివారు కాసీంగాని కుంట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న డొప్ప రాజు అనే యువకుడు తీవ్రగాయాల పాలయ్యాడు. లింగాలఘణపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకుర్తి నుంచి జనగామ వైపుకు వస్తున్న ఆర్టీసీ బస్సును జనగామ నుంచి పాలకుర్తి వైపుకు వెళ్తున్న ఏపీ 24ఎఫ్5041 నెంబర్‌గల బైక్ రాంగ్ రూట్‌లో వచ్చి బస్సును ఢీకొట్టగా బైక్ డ్రైవింగ్ చేస్తున్న రాజు తలకు బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం స్థానికులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యసాయం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. లింగాలఘణపురం ఎస్సై శ్రవణ్‌కుమార్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

మహిళపై దాడి చేసిన ఏడుగురిపై కేసు

పాలకుర్తి, సెప్టెంబరు 28 : అకారణంగా మహిళపై దాడి చేసి చితకబాదిన సంఘటనలో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయిప్రసన్నకుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోతులబాదు గ్రామానికి చెందిన చిట్యాల నర్సమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన కొంత మంది నర్సమ్మపై దాడి చేసి కొట్టారు. బాదితురాలి కుమారుడు, అదే గ్రామానికి చెందిన వేరే కులానికి చెందిన యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో యువతి తల్లిదండ్రులు, బంధువులు నర్సమ్మ కుటుంబాల మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తులైన యువతి బంధువులు నర్సమ్మపై దాడి చేసి చితకబాదారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తాటికొండలో కొండచిలువ కలకలం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 28: మండలంలోని తాటికొండ గ్రామంలో బండ లింగయ్య అనే రైతు వ్యవసాయబావి వద్ద శనివారం కొండచిలువ ప్రత్యక్షమైంది. రోజు మాదిరిగానే రైతు పశువుల కోసం వరిగడ్డివాము వద్ద గడ్డిని లాగుతున్న క్రమంలో గడ్డిలో నుంచి ఒక్కసారిగా కొండచిలువ బయటపడింది. అక్కడ ఉన్న వారి సాయంతో కొండచిలువ ను కర్రలతో చంపి పడవేశారు. తరుచుగా కొండచిలువలు ప్రత్యక్షం కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతు న్నారు.

మట్టి తరలింపునకు పాల్పడితే కేసులు

చిలుపూర్, సెప్టెంబరు 28 : నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిం పునకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా మైనింగ్ ఏడీ (అసిస్టెంట్ డైరెక్టర్) డాక్టర్ గుర్రం విజయ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని నష్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థులు, ఫిర్యాదుదారులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలం లోని నష్కల్ రెవెన్యూ పరిధిలోని ఏనెలో నిత్యం తవ్వకాలు చేపట్టి లారీల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తు న్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలమేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీవో శ్రీపాద మధుసూధన్, ఎస్సై సిరిపురం నవీన్‌కు మార్, ఎమ్మార్ఐ కలువల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ స్నేహ, గ్రామస్థులు గంటె ఉపేందర్‌యాదవ్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కర్ణకంటి స్వప్న పాల్గొన్నారు.

అవినీతి అధికారుకు అడ్డాగా జనగామ

జనగామ రూరల్, సెప్టెంబరు 28: ఎన్నో ఉద్యమాలు చేసి జనగామ జిల్లాను సాధించుకుంటే జనగామ జిల్లా అవినీతి అధికారులకు అడ్డాగా మారిందని సీపీఎం నాయకుడు గోపి అన్నారు. సీపీఎం పట్టణ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గోపి మాట్లాడారు. జనగామ జిల్లా సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి జైలు జీవితాన్ని అనుభవించి కొట్లాడి సాధించుకున్న జనగామ జిల్లా అవినీతి అధికారుల వలన భ్రష్టు పట్టిపోతుందన్నారు. జనగామ జిల్లా అధికారులు ఇష్టరాజ్యంగా లంచాలు తీసుకుంటున్న కూడా కలెక్టర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లాలో అవినీతి అక్రమాలు జరుగకుండా రాష్ట్ర స్థాయి అధికారులచే అన్ని డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్ ఫైల్‌లను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లంచగొండి అధికారుల అవినీతికి వ్యతిరేకంగా బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జోగు ప్రకాశ్, ఎండీ హజర్,కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌మెన్‌ల కృషి అభినందనీయం


వాటర్‌మెన్లను అభినందిస్తున్న డీపీవో స్వరూప

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 28: గ్రామాల వారిగా నిరంతరం తాగునీటి సరపరా చేస్తూ ప్రజల దాహర్తి తీరు స్తున్న వాటర్ మెన్ల కృషి అభినందనీయం మని డీపీవో స్వరూప తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వాటర్‌మెన్‌లకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో డీపీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షణ ముగించుకున్న వాటర్ మెన్‌లను డీపీవో ఆధ్వర్యంలో సన్మానించి వారికి ప్రశంసా కార్డులను అందించారు. ఎంపీడీ వో విజయశ్రీ, ఎంపీవో నర్సింగరావు, డీఈ కరుణ్‌కుమార్, ఏఈ ప్రశాంత్, ఇంజనీర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శైవగమ శాస్త్రం సర్వజనహితం

పాలకుర్తి, సెప్టెంబరు 28 : శైవగమ శాస్త్రం సర్వజన హితం అని శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ముఖ్య అర్చకుడు దేవగిరి అనిల్ శివాచార్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆవరనలో తెలంగాణ ఆదిశైవ బ్రాహ్మణ పండిత పరిషత్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శైవాగమ శాస్త్రం సర్వమానవాళిని జీవన శైలికి మార్గ దర్శకమన్నారు. పరమేశ్వరుడి పంచముఖల నుంచి ఉద్భవించిన 28 ఆగమముల వైభవం , ప్రాశస్త్యాని, శాస్త్రలో ఉన్న ఆచారముల గురించి పరిషత్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులో శివకిరన్, రవి, సునిల్, శ్యామ్, ఉన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి నిధులువ్వాలి


ఎంపీ కడియం కావ్యకు వినతిపత్రం ఇస్తున్న వెంకటాద్రిపేట గ్రామస్థులు

చిలుపూర్, సెప్టెంబరు 28 : అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవనాన్ని పూర్తి చేసేందుకు అవస రమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ.. మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన గ్రామస్థులు ఎమ్మెల్యే కడియం శ్రీహ రితో పాటు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు వినతిపత్రాలను అందజేశారు. శనివారం అంబేద్కర్ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం కొమురెల్లి, మాజీ సర్పంచ్ చల్లా రాజ మహేందర్ రెడ్డి నేతృత్వంలో ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన గ్రామస్థులు సమస్యను వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కనకం కొమురెల్లి, రాజ మహేందర్ రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు కనకం సుధాకర్, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ సెక్రటరీ కనకం జాన్ కొమురయ్య, లక్ష్మీనారాయణ, కనకం మల్లేషం, యాదగిరి పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

చిలుపూర్, సెప్టెంబరు 28 : గ్రామాలభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మాధవీలత అన్నారు. శనివారం మండలంలోని చిన్నపెండ్యాల జీపీ కార్యాలయంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడంపై ఎస్‌హెచ్‌జీ మహిళలతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీ మాధవీలత మాట్లాడుతూ, జీపీ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరిస్తున్న చెత్తను వేరు చేయకపోవడంతో సమస్యలు వస్తున్నాయని, ఒక్కో సందర్భంలో కార్మికులు గాయాల బారిన పడుతున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీపాద మధుసూధన్, ఏపీఎం ఈద రమేష్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ తౌటిరెడ్డి శశిధర్‌రెడ్డి, ఐకేపీ సీసీ గట్టు శ్రీనివాస్, సింగపురం కిరన్‌కుమార్, వీవోఏలు వేమునూరి రాధిక, తాళ్లపల్లి కవిత, ఉమ, అనిత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల, సెప్టెంబరు 28: మండలంలోని పలు గ్రామాల్లో పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. దేవరుప్పులలో దొంతి ఇస్తారి అనారోగ్యంతో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీత్యతండాకు చెందిన భూక్య బాపు అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా నల్లకుంటత ండాలో బీఆర్ఎస్ కార్యకర్త భానోతు సంతోష్ నాయనమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు ఎలే సోమ సుందర్, చిలుపురం సోమయ్య, రామ్‌సింగ్, వంగ అర్జున్, చింత రవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

●కొడకండ్ల : మండలకేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్ నేతి ఉపేందర్ తల్లి శశిరేఖ శనివారం ఉదయం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలిసిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారింటికి వెళ్ళి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయనతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆసిఫ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌కు అవకాశం కల్పించాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 28: తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే రేషన్‌కార్డుల అప్లికేషన్‌లను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను గ్రామీణ స్థాయిలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్‌లకు అవకాశం కల్పించాలని కోరుతూ వీఎల్ఈలు శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్ తెలిపారు. వీటిలో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల ఆన్‌లైన్ అవకాశాలు కల్పించాలన్నారు. ఇందుకు మంత్రి స్పందించి ప్రిన్సిపల్ సెక్రెటరీ సివిల్ సప్లయ్ డీఎస్ చౌహాన్‌కు పరిశీలనకు పంపారని తెలిపారు.

గీత కార్మికులకు అవగాహన శిబిరం

దేవరుప్పుల, సెప్టెంబరు 28: మండలంలోని పలు గ్రామాల కల్లుగీత కార్మికులను రంభోజీగూడెంలో కాటమయ్య రక్షణ కవచం-సేఫ్టీ మోకుల శిక్షణ అవగాహన శిబిరం నిర్వహించగా ముఖ్య అతిథిగా జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ హాజరయ్యారు. దేవరుప్పుల మండలంలోని రంభోజీగూడెంలో చిన్నమడూరు, సింగరాజుపల్లి, రాంరాజుపల్లి, గొల్లపల్లి, దేవరుప్పుల, ధర్మాపురం, సీతారాంపురం, కోలుకొండ, ధర్మాపురం, మాధాపురం, పెద్దమడూర్ గ్రామాల గీత కార్మికులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకట మల్లయ్య, ట్రైనర్స్ గూడ రవీందర్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

దేవరుప్పుల, సెప్టెంబరు 28: దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు ఈనెల 27, 28తేదీలలో నిర్వహించగా మండలంలోని 13పాఠశాలల నుంచి 700మంది విద్యార్థులు హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో బాలికల జట్లు 8, బాలుర జట్లు 3కలిపి మొత్తం 144మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మడల స్పెషల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము తెలిపారు. వీరంతా జిల్లాలో జరిగిన క్రీడల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

అక్టోబరు 3న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 28: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు అక్టోబరు 3న నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ - 14, 16, 18, 20 విభాగాలలో బాలబాలికలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం ఎంపికలు నిర్వహిస్తారన్నారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబరు 7, 8 తేదీలలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. పాల్గొనే క్రీడాకారులు అక్టోబరు 3న ఉదయం 7 గంటలకు జనన ధృవీకరణ పత్రంతో మినీ స్టేడియంలో హాజరు కావాలన్నారు. లాంగ్‌జంప్, బ్యాక్‌త్రో, 600 మీ. పరుగు, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, హ్యామర్‌త్రో లలో పోటీలు ఉంటాయని, వివరాలకు మనోజ్‌కుమార్‌ను 98850 46437లో సంప్రదించాలన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

బచ్చన్నపేట, సెప్టెంబరు 28: అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివా రం మండలంలోని బసిరెడ్డిపల్లిలో వెన్నుపూస వ్యాధితో బాధపడుతున్న పొన్నబోయిన ఇందూ వైద్యం కోసం రూ. 1.50 లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వంచ వెంకట్‌రెడ్డి, శేఖర్, బాలగోని కనకయ్య, మల్లం శ్రీనివాస్, కొంరయ్య, పాల్గొన్నారు.

అక్టోబరు 1న బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ

జనగామ రూరల్, సెప్టెంబరు 28: సీపీఎం సినియర్ నాయకుడు బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ అక్టోబరు 1 జనగామలో నిర్వహిస్తునట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం శ్రీనివాస్ సంస్మరణ సభ కరపత్రాలను నాయకులు అవిష్కరించారు. అక్టోబరు1 శ్రీనివాస్ సంస్మరణ సభ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ నిర్వహిస్తామని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జానపద నృత్య ప్రదర్శన పోటీలు

జనగామ రూరల్, సెప్టెంబరు 28: జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిలా బీఈడీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అకా డమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రాము హాజరై మాట్లాడారు. ఈ పోటీలో గెలుపొం దిన విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొం టారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వీరాంజని, హిమబిందు, డాక్టర్ రజిత రాణి, దామెర ఉపేందర్ ఉపాధ్యాయులు అనిల్ పాల్గొన్నారు.

జీడికల్ ఆలయంలో అధికారుల సందర్శన

లింగాలఘణపురం, సెప్టెంబరు 28: మండలంలోని జీడికల్ శ్రీరామచంద్రస్వామి ఆలయాన్ని శనివారం ఇంజనీరింగ్ అధికారులు సందర్శించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అబివృద్ధి పనులను చేపట్టేందుకు ఇంజనీరింగ్ అధికారులు డీఈఈ కె రాజేశ్వర్‌రావు, ఏఈఈ రాజయ్య, అసిస్టెంట్ స్థపతి దామోదర్ ఈవో వంశీ ఆలయ పరిసరాలను, అసంపూర్తి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కెకె రాములు, భరత్, మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతికేక విధానాలపై పోరుబాట

దేవరుప్పుల, సెప్టెంబరు 28: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో సీపీఎం శాఖ మహాసభ జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెద్దమడూరు గ్రామశాఖ కార్యాదర్శిగా ఐలాపురం నర్సమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ మండలనాయకులు ఇంటి వెంకటరెడ్డి, చెరిపెల్లి ఉమారాణి, గనిపాక సత్తెమ్మ, అనిత, లక్ష్మీ, ముత్యలు, రేణుక పాల్గొన్నారు.

● రఘునాథపల్లి : దేశంలో ప్రజలందరికి ఆర్థిక, సామాజిక సమానత్వం తదితర సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్‌లో శనివారం జరిగిన సీపీఎం గ్రామ మహా సభలో ఆయన మాట్లాడారు. అనంతరం సిపిఎం గ్రామ కార్యదర్శిగా శాగ యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు పాల్గొన్నారు.

● బచ్చన్నపేట : పేద ప్రజలకు అండగా నిలిచేది సీపీఎం పార్టీ ఒక్కటేనని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్‌లన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యం వద్ద పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిగా కర్రె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. మినలాపురం ఎల్లయ్య, అశోక్ పాల్గొన్నారు.